సాక్షి
తిరుపతి
శనివారం । 22 । జూలై । 2023



జనగిరి!

జనంతో కిక్కిరిసిన క్రాస్‌రోడ్డు సెంటర్(ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న సీఎం వైఎస్.జగన్

కనుచూపు మేర బారులు తీరిన జనాలు.. కిక్కిరిసిన వీధులు.. హోరెత్తిన సీఎం జగన్ జిందాబాద్ నినాదాలు.. అభిమాన నేతను చూసి తరించిన అవ్వాతాతలు.. బస్సులెక్కి కేరింతలు కొట్టిన యువకులు.. సరదాగా సెల్ఫీలు దిగుతూ మురిసిపోయిన అక్కచెల్లెమ్మలు.. ఇవీ శుక్రవారం వెంకటగిరిలో కనిపించిన దృశ్యాలు.. నేతన్న నేస్తం ఐదో విడత కార్యక్రమానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు.

- నేతన్న నేస్తం గ్రాండ్ సక్సెస్
- జనంతో కిక్కిరిసిన వెంకటగిరి
- సీఎం వైఎస్ జగన్‌ను చూసి మురిసిన జనం

సాక్షి, తిరుపతి: వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమానికి జనం ఉప్పెనలా తరలివచ్చారు. శుక్రవారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరికి విచ్చేస్తున్నారని తెలుసుకున్న జనం తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి నేతన్నలు, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏర్పేడు–వెంకటగిరి, రాపూరు– వెంకటగిరి మార్గాలు జన జాతరను తలపించాయి.

బుల్లెట్‌లాంటి మాటలు..జనం జేజేలు

వలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలను పెద్ద పెద్ద అక్షరాలతో ముద్రిస్తున్న పచ్చపత్రికలపై సీఎం తూటాల్లాంటి మాటలతో విరుచుకుపడ్డారు. వలంటీర్లపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ.. వారి క్యారెక్టర్ గురించి పేరు పేరున వివరిస్తుంటే.. జనం చప్పట్లు, ఈలలు వేస్తూ జేజేలు పలికారు. ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ ఆడవారిని మోసగించి వివాహం చేసుకుని, ఆ తర్వాత వదిలేయడం గురించి వివరిస్తున్నప్పుడు సభికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. సీఎం వైఎస్ జగన్ వేలాది మంది సాక్షిగా బుల్లెట్ లాంటి మాటల తూటాలు పేలుస్తుంటే జనం జేజేలు పలుకుతూ హర్షం వ్యక్తం చేయడం కనిపించింది. మరో వైపు సభకు హాజరైన వారు అధిక శాతం మంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలను వీడియో రికార్డ్ చేయడం కనిపించింది. అలా రికార్డ్ చేసిన వీడియోను తన ఫ్రెండ్స్, వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తూ ఆనందాన్ని పంచుకోవడం విశేషం.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం:: తిరుపతి - 517502

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము మరియు అడవులు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 ననుసరించి M/s పుల్కిత్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే సర్వేనెం.223/3, 303/1, 303/4, 309 & 310/1, మేర్లపాక(V), ఏర్పేడు (M), తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ పరిధిలో స్టీలు ప్లాంటు విస్తరణకు ప్రతిపాదించినారు. (డిఆర్ఐ కిల్న్స్ ద్వారా (స్పాంజ్ ఐరన్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము1,20,000 టిపిఏ నుండి 4,33,500 టిపిఏ కు), CCM & LRF తో కూడిన ఇండక్షన్ ఫర్నేస్‌ల ద్వారా (MS ఇంగాట్స్ / బిల్లెట్స్ / HOT బిల్లెట్స్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము 1,25,400 టిపిఏ నుండి 3,89,400 టిపిఏ కు, WHRB ఆధారిత పవర్ ప్లాంట్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము 8 MW నుండి 31 MWకు పెంచుటకు ప్రతిపాదించినారు. ఇంకా దానితోపాటు కొత్త యూనిట్స్ 27 మెగావాట్ల ఉత్పత్తి యొక్క సామర్థ్యము కలిగిన క్రొత్త FBC ఆధారిత పవర్ ప్లాంట్, క్రొత్త 2 ×4.5 యం.వి.ఏ సబ్ మర్జడ్ ఆర్క్ ఫర్నేస్ ద్వారా ఫెర్రో అల్లోయ్స్ (FeMn-25,200 TPA / SiMn - 14,400 TPA) ఉత్పత్తి చేయుటకు మరియు 50,000 ఇటుకలు / రోజుకు ఉత్పత్తి సామర్థ్యము కలిగిన ఇటుకల యూనిట్ స్థాపించుటకు పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, తిరుపతి వారిచే ఈ ప్రకటన జారీ చేయబడినది. ప్రతిపాదిత కార్యకలాపాల యొక్క వివరములు ఈ క్రింద వివరించడమైనది.

1. కంపెనీ పేరు,చిరునామా మరియు టెలిఫోన్ నెం.	M/s పుల్కిత్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్, (స్టీలు ప్లాంటు విస్తరణ) సర్వేనెం.223/3, 303/1, 303/4, 309 & 310/1 , మేర్లపాక (V), ఏర్పేడు(M), తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ సెల్: 9676511161 & 9154851640, ఈమెయిల్:venugopal.pulkit@gmail.com
2. కార్యకలాపాల నిర్వహణకు ప్రతిపాదించబడిన ప్రదేశము	సర్వేనెం.223/3, 303/1, 303/4, 309 & 310/1 , మేర్లపాక (V), ఏర్పేడు(M), తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్
3. సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు,చిరునామా మరియు ఫోన్‌నెంబరు	శ్రీ. ఎస్.వేణుగోపాల్, జి.ఎం-అడ్మినిస్ట్రేషన్, 163/1, కె.సన్స్ కాంప్లెక్స్ 1వ అంతస్తు బ్రాడ్వే, ప్రకాశం సాలై, చెన్నై, సెల్: 9676511161 & 9154851640, ఈమెయిల్:venugopal.pulkit@gmail.com
4. ప్రతిపాదిత కార్యకలాపాలకు కేటాయించిన పెట్టుబడి	రూ.455.00 కోట్లు
5. ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	స్టీలు ప్లాంట్ విస్తరణ (డిఆర్ఐ కిల్న్స్ ద్వారా (స్పాంజ్ ఐరన్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము 1,20,000 టిపిఏ నుండి 4,33,500 టిపిఏ కు),CCM & LRF తో కూడిన ఇండక్షన్ ఫర్నేస్‌ల ద్వారా (MS ఇంగాట్స్/బిల్లెట్స్/HOT బిల్లెట్స్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము 1,25,400టిపిఏ నుండి 3,89,400టిపిఏ కు, WHRB ఆధారిత పవర్ ప్లాంట్ ఉత్పత్తి యొక్క సామర్థ్యము 8MW నుండి 31 MWకు పెంచుటకు ప్రతిపాదించినారు.ఇంకా దానితోపాటు కొత్త యూనిట్స్ 27 MW ఉత్పత్తి యొక్క సామర్థ్యము కలిగిన క్రొత్త FBC ఆధారిత పవర్ ప్లాంట్, క్రొత్త 2 ×4.5 యం.వి.ఏ సబ్ మర్జడ్ ఆర్క్ ఫర్నేస్ ద్వారా ఫెర్రో అల్లోయ్స్(FeMn-25,200 TPA / SiMn - 14,400 TPA) ఉత్పత్తి చేయుటకు మరియు 50,000 ఇటుకలు / రోజుకు ఉత్పత్తి సామర్థ్యము కలిగిన ఇటుకల యూనిట్ స్థాపించుట
6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 24.08.2023 సమయం : ఉ.10.30 గంIIలకు ప్రదేశం : M/s పుల్కిత్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణము, సర్వేనెం.223/3, 303/1, 303/4, 309 & 310/1,మేర్లపాక (V), ఏర్పేడు(M), తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న పారిశ్రామిక ప్రాంగణము వద్ద

7. ప్రతిపాదనకు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ & REIA రిపోర్టులను ప్రజల సౌకర్యార్థం ఈ క్రింది కార్యాలయముల్లో లభ్యపరచడమైనది.
a) జిల్లా కలెక్టరు & మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, తిరుపతి జిల్లా
b) చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, చిత్తూరు జిల్లా
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, తిరుపతి జిల్లా
d) రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా
e) యస్.కె.శ్రీవాస్తవ, డైరెక్టర్ ఇండస్ట్రీస్-1ఎ-II మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్ & క్లైమేట్ చేంజ్(MoEF & CC), గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇందిరా పర్యావరణ భవన్, జోర్బఘ్ రోడ్డు, న్యూ ఢిల్లీ- 110003
f) ది అడిషనల్ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(సి),మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్ & క్లైమేట్ చేంజ్ వారి కార్యాలయము, కెథడ్రల్ గార్డెన్‌రోడ్డు, నుంగంబాక్కం, చెన్నై-600034
g) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయము, బోర్డు ఆఫీస్, కస్తూరిబాయిపేట, విజయవాడ
h) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయము, జోనల్ కార్యాలయము, కృష్ణా నగర్ రైల్వే గేట్ దగ్గర, కర్నూలు
i) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయము, ప్రాంతీయ కార్యాలయము, ఎన్.టి.రోడ్డు, తిరుపతి
j) తహశీల్దారు వారి కార్యాలయము, ఏర్పేడు మండలము, చిత్తూరు జిల్లా
k) గ్రామ పంచాయతీ కార్యాలయం, మేర్లపాక (V),ఏర్పేడు (M), తిరుపతిజిల్లా

కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ ఎస్.ఓ.నెం.1533 తేది: 14.09.2006లో పేర్కొనబడిన (వరుస క్రమము 7III(ii) (ఎ) మరియు (బి)లలో) రీతిలో ఈ ప్రతిపాదన కార్యకలాపాలకు వలన నష్టపోవు ప్రజల నుండి మరియు పర్యావరణ సంబంధిత అంశముల వల్ల ప్రభావితపు ప్రజల నుండి వ్యాఖ్యలు, అభ్యంతరములు ఏవైనా వున్నట్లయితే వాటిని లిఖిత పూర్వకంగా ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, తిరుపతి వారికి తెలుపవచ్చును. అటువంటివారు, పైన పేర్కొనబడిన తేదీన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో కూడా పాల్గొని తమ అభిప్రాయములు స్వయముగా తెలుపవచ్చును.

సం/-
ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయము, తిరుపతి

ప్రదేశం : తిరుపతి
తేది : 22.07.2023

పేదల గుండె నిండా జగనన్నే

- ప్రతి గడపలోనూ రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి
- చంద్రబాబు, పవన్‌లు ఎన్ని విమర్శలు చేసినా నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన



జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం: 'పేదోళ్లే నా జీవితం.. పేద వాళ్లే నా ఊపిరి.. పేదవాళ్ల సంక్షేమమే నా లక్ష్యం' అంటూ అనేక సంక్షేమ పథకాలు అందించి పేదోళ్ల గుండెల్లో సీఎం జగనన్నే సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతి 7వ డివిజన్ కొర్లగుంటలో శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్, టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి వివరించారు. ఏ గడపకు వెళ్లినా రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధిపొందిన వాళ్లే కనిపించారని తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడు జగనన్నను మళ్లీ మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. పేదోళ్ల పక్షాన నిలబడి అనేక సంక్షేమ పథకాలను అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు జగనన్న అయితే, పెత్తందారులకు కొమ్ముగాస్తూ రూ. కోటాను కోట్లు దండుకున్న నాయకులు చంద్రబాబు, పవన్‌కళ్యాన్ అన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపానపోలేదన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాన్‌లు జగనన్నపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, టీ.మునిరామిరెడ్డి, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు వేమూరి జ్యోతిప్రకాష్, వెంకటేష్, పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దేవదానం, బీ.రవిచంద్రారెడ్డి, ధనశేఖర్, వెంకటేస్‌రాయల్ జగదీష్, ఈశ్వర్, పురుషోత్తం, అముల్‌బాబు, నాదముని, శ్యామల పాల్గొన్నారు.

మీ సేవకుడ్ని నేను!

- గడపగడపలో అపూర్వ స్వాగతం
- ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మోహిత్‌రెడ్డి



గజమాల, మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న నేతలు

పాకాల: 'మీ సేవకుడ్ని నేను.. సేవ చేసే భాగ్యం కల్పించండి.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించండి' అని చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పాకాల మండలం, చెన్నుగారిపల్లె పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వివరించారు. ముందుగా పంచాయతీ పరిధిలోని హసన్నపురం, మనిపిరెడ్డిరెడ్డిపల్లి, మణిపిరెడ్డిపల్లి దళితవాడలో కలియతిరిగారు. స్థానిక నాయకులు, మహిళలు మంగళ హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఆప్యాయత కురిపించారు. చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి రుణపడి ఉన్నామని, తమకు ఎలాంటి కష్టం వచ్చినా ఇంటికి పెద్ద కుమారుడు లాగా సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. కరోనా లాంటి కష్ట కాలంలో తన నియోజకవర్గ ప్రజలను కాపాడుకోవాలని ప్రతి ఇంటికీ కూరగాయలు, పండ్లు, నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు అందించారని గుర్తుచేశారు. నిత్యం చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటూ ఆయన రుణాన్ని తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. స్పందించిన మోహిత్‌రెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజాసేవకే అంకితమవుతానని చెప్పారు. అనంతరం చెన్నుగారిపల్లి పంచాయతీ, మణిపిరెడ్డిపల్లి గ్రామంలో రూ.90 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నాడు–నేడులో పనులను నిర్వహించినట్టు వివరించారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, సర్పంచ్ కళావతి, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ పవన్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు నంగా కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రఘుపతి, హరికృష్ణారెడ్డి, రమేష్, మోహన్, శివప్రసాద్, చంటి, ఆనందచౌదరి పాల్గొన్నారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.61,310
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,506

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.76,700
రిటైల్ వెండి గ్రాము	రూ.78.70

రైలు ప్రయాణికులకు రూ.20కే భోజనం



రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు చవకైన ధరకు అందిస్తున్న భోజన ప్యాకెట్లు

రేణిగుంట: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నాలుగు రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా రైల్వే శాఖ జనరల్ కోచ్ ప్రయాణికులకు రూ.20కే నాణ్యమైన భోజనం, రూ.50కి కాంబో భోజనాన్ని అందించేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఐఆర్‌సీటీసీ కిచెన్‌యూనిట్ల ద్వారా రేణిగుంట రైల్వే స్టేషన్‌లో అమ్మకాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనరల్ కోచ్‌లలో ప్రయాణించే వారికి అందుబాటులో ఉండడానికి జనరల్ కోచ్‌లు నిలిచే ప్రాంతాల్లో ప్లాట్‌ఫాంపై ఈ కౌంటర్లను ఏర్పాటు చేశారు. రైలు ప్రయాణికులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని చౌకధరకు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చేట్టారని రైల్వే అధికారులు తెలిపారు. రూ.20ల ఎకానమీ మీల్స్‌లో 7పూరీలు, ఆలూ, ఊరగాయ ఉంటాయని, రూ.50 కాంబో మీల్స్ ప్యాక్‌లో పెరుగన్నం, సాంబారు అన్నం, లెమన్‌రైస్ ఉంటాయని, అయితే దానికి ప్రత్యామ్నాయంగా రైస్, రజ్మా, ఊరగాయ ఉంటాయని సిబ్బంది తెలిపారు. కేవలం జనరల్ కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు మాత్రమే ఈ ఆహారం అందిస్తున్నారు.

వేర్వేరు చోట్ల కర్ణాటక మద్యం పట్టివేత



చిత్తూరులో సీజ్ చేసిన మద్యంతోపాటు నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు



నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్ఈబీ సిబ్బంది



పలమనేరు : పట్టుబడిన మద్యం, వాహనంతో సెబ్ అధికారులు

చిత్తూరు అర్బన్/పలమనేరు : జిల్లాలో శుక్రవారం వేర్వేరు చోట్ల పోలీసులు, ఎస్ఈబీ అధికారులు చేపట్టిన తనిఖీల్లో కర్ణాటక మద్యం పట్టుబడింది. వివరాలు.. తిరుపతి–బెంగళూరు జాతీయ రహదారిపై చెర్లోపల్లె వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కారులో 50 బాక్సుల్లో తీసుకువస్తున్న టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు తేనబండకు చెందిన ఎస్.తులసీరామ్(28) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు ఎస్.జయశంకర్ పరారయ్యాడు. కారుతోపాటు పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.4లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసమూర్తి తెలిపారు. కార్యక్రమంలో సీఐ గంగిరెడ్డి, ఎస్ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ఎస్ఈబీ ఆధ్వర్యంలో

చిత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రూరల్ పోలీసులు కర్ణాటక మద్యం తరలిస్తున్న టి.బాబు (50) అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలమనేరు–చిత్తూరు జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు పట్టుబడ్డాడు. 90 టెట్రా ప్యాకెట్లు సీజ్ చేశారు. తనిఖీల్లో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

పలమనేరులో..

జరావారిపల్లె–కీలపట్ల మార్గంలోని గంగమ్మ గుడి వద్ద ఓ కారులో రూ.2లక్షలు విలువైన 480 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ ఎల్లయ్య శుక్రవారం తెలిపారు. కారుతోపాటు మరో ఎస్కార్ట్ బైక్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. గంగవరం మండలం కీలపట్లకు చెందిన భద్రయ్యపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. దాడుల్లో ఎస్ఐ రామదాసు పాల్గొన్నారు.

'జన ఔషధి'కి ఝలక్!

ప్రజలకు తక్కువ ధరకే మందులు అందించేందుకు కేంద్రప్రభుత్వం 'ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన'కు శ్రీకారం చుట్టింది. ప్రత్యేకంగా దుకాణాలను ఏర్పాటు చేసి చౌకగా జెనరిక్ మెడిసిన్స్ విక్రయిస్తోంది. అయితే ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే మెడికల్ షాపుల్లో జెనరిక్ మందులు అమ్మడం లేదు. కొందరు వైద్యులతో కుమ్మక్కై బ్రాండెడ్ మెడిసిన్స్‌నే అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో షుగర్.. బీపీ తదితర దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కారు చౌకగా లభించే జెనరిక్ మందులు దొరకకపోవడంతో చేసేదిలేక ఎక్కువ ధర చెల్లించి బ్రాండెడ్ మెడిసిన్స్‌నే కొనుగోలు చేసుకుంటున్నారు. జిల్లా సరిహద్దు మండలాల్లోని వారైతే పొరుగు రాష్ట్రాల్లోని జెనరిక్ షాపులకు వెళ్లి మందులు తెచ్చుకుంటున్నారు.

- కనుమరుగవుతున్న జెనరిక్ దుకాణాలు
- మెడికల్ షాపుల నిర్వాహకులతో కుమ్మక్కవుతున్న వైద్యులు
- ఖరీదైన మందులతో ప్రజల జేబుకు చిల్లు



కర్ణాటకలోని ముళబాగిలులో ఏర్పాటు చేసిన జెనరిక్ మందుల దుకాణం

పలమనేరు : ఒకే రకమైన మందులు, ఒకే ఫార్ములాతో తయారుచేయబడినవి బ్రాండెండ్ పేరిట అధిక ధరలకు అమ్ముతుంటే, జనరిక్ దుకాణాల్లో కారుచౌకగా విక్రయిస్తున్నారు. జిల్లాలోని మెడికల్ షాపుల్లో ఎక్కడా రోగులకు జెనరిక్ మందులను అమ్మడం లేదు. రోగులు వీటికి అలవాటు పడితే బ్రాండెండ్ మందులను కొనరని పసిగట్టిన మెడికల్స్ నిర్వాహకులు ఓ పద్ధతి ప్రకారం జెనరిక్ దుకాణాలు లేకుండా చేసేస్తున్నారు. దీనికి తోడు కొందరు ప్రైవేటు వైద్యులు సైతం మెడికల్ దుకాణాల వారు ఇచ్చే కమీషన్లు, ఫార్మా కంపెనీల ప్రతినిధులు అందించే బహుమతులు, టూర్‌లకు దాసోహమై జెనరిక్ మందులను రాయడమే మానేశారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నిత్యం మందులను వాడే రోగులు అధిక ధరలకు బ్రాండెడ్ మెడిసిన్స్ కొనలేక కర్ణాటక, తమిళనాడులోని జెనరిక్ దుకాణాలపై ఆధారపడుతున్నారు.

70శాతం తక్కువ ధర...

మధుమేహ వ్యాధికి సంబంధించి మాక్‌గ్లిమ్ (ఎంపీ-2)(గ్లిమిప్రైడ్, పయోగ్లిటజోన్ అండ్ మెట్‌ఫార్మిన్ ట్యాబెట్ స్ట్రిప్ (10 మాత్రలు) రూ.82.90 పైసలుగా ఉంది. అంటే ఓ ట్యాబ్లెట్ ధర రూ.8.30 పైసలు. అదే జెనరిక్ దుకాణంలో ఇదే ట్యాబ్లెట్ల ధర రూ.31.90పైసలుగా ఉంది. అంటే ఓ ట్యాబ్లెట్ రూ.3లకే దొరుకుతుంది. సాధారణంగా జ్వరానికి వాడే డోలో–650 స్ట్రిప్ (15 ట్యాబెట్లు) రూ.40లుగా ఉండగా ఇవే జెనరిక్‌లో రూ.10.18 పైసలుగా ఉంది. అంటే బ్రాండెడ్ మెడిసిన్స్ కంటే జెనరిక్ మందులు 60 నుంచి 70శాతం తక్కువకే దొరుకుతున్నాయి. అయితే జెనరిక్ షాపులు అవసరాలకు తగ్గట్టు అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందిపడుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో పట్టణాలు, నగరాల్లో జెనరిక్ దుకాణాలు ఏర్పాటు చేశారు. కాలక్రమంలో నష్టాలను చూపించి కొన్ని మూసివేశారు. తొలుత 15 జెనరిక్ షాపులు ఉంటే, ప్రస్తుతం పది మాత్రమే ఉన్నాయి. అది కూడా చిత్తూరు, తిరుపతికి మాత్రమే పరిమితం కావడం గమనార్హం.

తేడా ఏంటంటే..!

సాధారణంగా ఒక ఫార్మా కంపెనీ ఓ మందును పరిశోధనలు చేసి కనిపెట్టి దానిపై క్లినికల్ ట్రయల్స్ చేసి డగ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి పేటెంట్ పొందుతుంది. దీనిపై 20 ఏళ్ల పాటు సంబంధిత కంపెనీకే సర్వ హక్కులు దక్కుతాయి. అదే మందును 20 ఏళ్ల దాటిన తర్వాత ఏ కంపెనీనైనా ఆ ఫార్ములాను ఉపయోగించి ట్యాబెట్లు తయారు చేసుకోవచ్చు. దీంతో వీటి ధర కారుచౌకగా మారుతుంది. ఈ రెండింటిలోనూ ఒకే మందు ఉంటుంది. కాని ఈ విషయాన్ని జనానికి తెలియకుండా బ్రాండెడ్ కంపెనీలు మభ్యపెడుతున్నాయి.

కర్ణాటకకు వెళుతున్నాం



షుగర్ మాత్రలు స్థానిక మెడికల్ షాపుల్లో ఎక్కువ ధర. అదే కర్ణాటకలోని జెనరిక్ దుకాణంలో తక్కువ రేటుకే దొరుకుతున్నాయి. అందుకని నేను తరచూ ముళబాగిలు, కోలారుకు వెళ్లి మందులు కొనుక్కొంటున్నా. జెనరిక్ దుకాణాలను ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది.

– ఆనంద్, బైరెడ్డిపల్లె

ఫార్ములా ఒకటే



బ్రాండెడ్ ట్యాబెట్లు, జెనరిక్ మందుల్లో ఫార్ములా ఒకటే. అయితే బ్రాండెడ్ కంపెనీలకు అలవాటైన వారు జెనరిక్ మందులపై అపోహలు పెంచుకుంటున్నారు. జెనరిక్ ట్యాబెట్ల ధర చాలా తక్కువగా ఉండడంతో ఇవి మంచి మాత్రలు కావేమో అని అనుమానపడుతున్నారు. ఎలాంటి వ్యాధికైనా జెనరిక్ మందులను ధైర్యంగా వాడొచ్చు.

– హరగోపాల్, సూపరింటెండెంట్, ఏరియా ఆస్పత్రి, పలమనేరు

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించుకుని ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు చేసిన లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ నిండాయి. క్యూలైన్ బాట గంగమ్మ గుడి వద్దకు చేరింది. గురువారం అర్ధరాత్రి వరకు 63,628 మంది స్వామివారిని దర్శించుకోగా.. 33,548 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.26 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

40 యూనిట్ల మంజూరు

తిరుపతి అర్బన్: ఫిష్ ఆంధ్ర పథకంలో భాగంగా ప్రభుత్వం జిల్లాకు రూ.3 కోట్ల విలువ కలిగిన 40 యూనిట్లు మంజూరు చేసినట్టు మత్స్యశాఖ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసనాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా 40 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి, నాగలాపురం, గూడూరుకు రూ.50 లక్షల విలువ కలిగిన యూనిట్లు, రూ.10 లక్షల విలువ కలిగిన యూనిట్లు తిరుపతికి -5, కోట-1, నెరబైలు -1 మంజూరయ్యాయన్నారు. ఆగస్టులో 2 కోట్ల చేప పిల్లలను దిగుమతి చేస్తామని, తిరుపతి మత్స్యశాఖ కార్యాలయంలోని తొట్టిలతోపాటు కళ్యాణ్‌డ్యామ్, అరణియార్ ప్రాజెక్టులో వాటిని రెండు నెలలుపాటు జాలర్ల సమక్షంలో పెంచి, తర్వాత అక్టోబర్ 1వ తేదీ నుంచి జిల్లాలోని 560 ఇరిగేషన్ చెరువులకు సరఫరా చేస్తామని ఆయన వెల్లడించారు.

30న తులసి మహత్యం ఉత్సవం

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీన తులసి మహత్యం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. స్వామి వారికి తులసి దళం అత్యంత ప్రీతికరమైంది. శ్రావణ శుద్ధ ద్వాదశినాడు తులసి ఆవిర్భవించింది. ఈ బసందర్భాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు శ్రీగోవిందరాజస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం 9.30 నుంచి 10.30 గంటల వరకు స్వామివారి ఆస్థానం చేపడతారు. ఇందులో అర్చకులు తులసి మహత్యం పఠనం చేస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

రూ.10 లక్షల విరాళం



తిరుమల: తిరుపతిలోని బర్డ్ హాస్పిటల్ ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాసులురెడ్డి రూ.10 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు డీడీని శుక్రవారం టీటీడీ ఈవో ధర్మారెడ్డికి తిరుమలలో అందజేశారు.

వీఎల్‌టీ ఉంటేనే రిజిస్ట్రేషన్లు



తిరుపతి తుడా: తిరుపతి నగరంలోని ఖాళీ స్థలాలకు వేకంట్ ల్యాండ్ ట్యాక్స్ (వీఎల్‌టీ) ఉంటేనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్లకు అనుమతించాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. ఆమె శుక్రవారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, తిరుపతి, రేణిగుంట, తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్లతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థలాల రిజిస్ట్రేషన్ చేయాలంటే తప్పనిసరిగా వేకంట్ ల్యాండ్ ట్యాక్స్ (వీఎల్‌టీ) ఉండాలన్నారు. ఈ మేరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఉత్తర్వులు జారీ చేయాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌కు సూచించారు. తిరుపతి నగరంలోని ఖాళీ స్థలాలకు వీఎల్‌టీ వేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో 600కు పైగా ఖాళీ స్థలాలకు పన్నులు వేసేందుకు గాను యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్, తిరుపతి సబ్ రిజిస్ట్రార్ ఆనందన్, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ శోభారాణి, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, కేవీఎల్ వర్మ, డీసీపీ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

ఆగస్టులో టిడ్కో గృహాల ప్రారంభం

పుంగనూరు : పట్టణంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఆగస్టులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషాతో కలసి గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రూ.2.52 కోట్లతో నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ట్రయల్ రన్‌ను పరిశీలించారు. కాలనీలో విద్యుద్దీకరణ, సిమెంటు రోడ్లు, కాలువ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టిడ్కో చైర్మన్ మాట్లాడుతూ పుంగనూరులో నిర్మించిన 1,536 టిడ్కో గృహాలను ప్రారంభించడంపై మంత్రి పెద్దిరెడ్డితో చర్చించామన్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేస్తున్నామని వెల్లడించారు. రూ.4.12 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.

వేదికపై ఆశీనులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, అమర్‌నాథ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు



మురిపిస్తూ..

వరాల జల్లు కురిపిస్తూ!

అదే ఉత్సాహం.. అడుగడుగునా నీరాజనం.. ఊరంతా జన ప్రభంజనం.. ప్రియతమ నేతను చూసి మురిసిన జనం.. నేతన్నకు అభయహస్తం.. రాజులేలిన వెంకటగిరిపై వరాల వర్షం.. ఇదీ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరి పర్యటనలో కనిపించిన దృశ్యాలు .. నేతన్న నేస్తం ఐదో విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఉదయం నుంచే వెంకటగిరి పట్టణం జనంతో కిక్కిరిసిపోయింది. విశ్వోదయ కళాశాల నుంచి సభా ప్రాంగణం వరకు జై..జగన్.. జైజై..జగన్.. సీఎం జిందాబాద్ నినాదాలతో హోరెత్తింది. సీఎం ప్రసంగం కార్యకర్తలు, నేతలు, అక్కచెల్లెమ్మల్లో నూతనోత్సాహాన్ని నింపింది.



జనంతో పోటెత్తిన సభాప్రాంగణం

- అట్టహాసంగా వైఎస్సార్ నేతన్న నేస్తం
- వెంకటగిరిపై సీఎం జగనన్న వరాల వర్షం
- ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్లు
- వెంకటగిరి రూరల్‌కు రూ.20 కోట్లు
- జీజీఎంపీకి రూ.50 లక్షల చొప్పున మంజూరు
- బీసీ భవన్‌కు గ్రీన్ సిగ్నల్
- ప్రియతమ నేతను చూసి ఉప్పొంగిన జనం

వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్షాల జల్లు కురిపించారు. వైఎస్సార్ నేతన్న నేస్తం ఐదో విడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెంకటగిరికి విచ్చేసిన ఆయనకు స్థానిక సమస్యలపై స్పందించారు. తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలకు ఆయన సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని డక్కిలి మండలం, ఆల్తూరుపాడు రిజర్వాయర్‌ను పూర్తిచేసేందుకు రూ.553 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, కలువాయి, రాపూరు మండలాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు రూ.20 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. రూరల్ మండలాల్లో ఇరిగేషన్ చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల కోసం ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షల చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించారు. వెంకటగిరిలో బీసీ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మతల్లి జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు.

జనజాతర

వెంకటగిరి పట్టణం జనంతో కిక్కిరిసింది. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 10.15 గంటలకు వెంకటగిరికి చేరుకోగా.. ఆయనకు తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, అమర్‌నాథ్, తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మేరుగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు, ఆత్మకూరు ఎమ్మెల్యేలు వరప్రసాద్‌రావు, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కే.ఆదిమూలం, మేకపాటి విక్రమ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, చిత్తూరు, నెల్లూరు జెడ్పీ చైర్మన్లు జీ.శ్రీనివాసులు, ఆనం అరుణమ్మ, ఆనం జయకుమార్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. స్థానిక విశ్వోదయ కళాశాల హెలీపాడ్ ప్రాంతం నుంచి సీఎం వైఎస్సార్‌నేతన్న నేస్తం సభాప్రాంగణం వరకు ప్రత్యేక బస్సులో రోడ్‌షో నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా ప్రజలు ఎదురునిలబడి ప్రియతమ నేతను చూసి జై జగన్.. జైజై జగన్ నినాదాలు మిన్నంటించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సభాప్రాంగణం వద్ద చేనేతలతో మమేకమయ్యారు. చేనేతలతో కలిసి ఫొటోషూట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన సభలో ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా కనిపించారు. చేనేతల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి అవార్డు సాధించిన వెంకటగిరీయులు కూనా మల్లికార్జున్, బోగా రాము, చీరాలరెడ్డి, గౌరబత్తిన రమణయ్య, సజ్జా వీరయ్యను సీఎం ఆప్యాయంగా సత్కరించారు. రాజాకుటుంబీకులు డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్రలు సీఎంకు జ్ఞాపికను బహూకరించారు. పలువురు చేనేత సంఘాల నాయకులు నూలు, పట్టు మిశ్రమంతో తయారుచేసిన దండలు వేసి సీఎంను సత్కరించారు.



నేత కార్మికుడితో కలిసి మగ్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

> **మగ్గాన్ని ఆధునీకరించుకున్నా**
>
> 15 ఏళ్లుగా చేనేత వృత్తిలో ఉన్నా.. నేతన్న నేస్తం డబ్బులతో గుంతలో ఉన్న మగ్గాన్ని స్టాండ్ మగ్గంగా మార్చుకోవడమే కాకుండా విద్యుత్ మోటారుతో ఆధునీకరించుకున్నా. నాకు నేతన్న నేస్తం పథకమే కాకుండా అమ్మఒడి, ఆసరా పథకాలు కూడా అందుతున్నాయి.
>
> – ఎస్.మణెమ్మ, చేనేత కార్మికురాలు, వెంకటగిరి

> **వెంకటగిరికి పండుగ**
>
> సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో వెంకటగిరికి పండుగ వచ్చింది. నేతన్ననేస్తం నిధులు ప్రతి ఏటా అందుతున్నాయి. మాకు డబ్బులు వేయడమే కాకుండా వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం వెంకటగిరీయులందరిలో సంతోషం నింపింది.
>
> – పిచ్చుక సుబ్రమణ్యం, చేనేత కార్మికుడు, వెంకటగిరి

> **ఆ రోజులు పోయాయి**
>
> గతంలో చేనేత పనులు చేసుకోవాలంటే నూలు, పట్టు వంటి ముడిసరుకులు కొనుగోలు చేయాలంటే మాస్టర్ వీవర్ల వద్ద అప్పులు చేయడమో, లేక కూలికి నేయడమో చేస్తుండేవాళ్లం. నాలుగేళ్ల నుంచి నేతన్ననేస్తం డబ్బులు పడుతుండడంతో సొంతంగా నూలు, పట్టు, జరీ వంటి ముడిసరుకులు కొనుగోలు చేసుకుంటున్నాం. వడ్డీల భారం తగ్గింది. చీరలను మంచి ధరలకు అమ్ముకోగలుగుతున్నాం.
>
> – జింకా వెంకటలక్ష్మి, చేనేత కార్మికురాలు, బొప్పాపురం సాలె కాలనీ, వెంకటగిరి

మాజీ సీఎం నేదురుమల్లి విగ్రహావిష్కరణ



ఎన్‌జేఆర్ కాంస్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్

స్థానిక త్రిభువని సెంటర్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సతీమణి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, స్థానిక రాజా కుటుంబీకులు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణయాచేంద్రని ఆప్యాయంగా పలకరించారు. జనార్దన్‌రెడ్డి తనయుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నియోజకవర్గంలోని మండలస్థాయి నాయకుల వీడ్కోలు పలికారు. తర్వాత సీఎం హెలీకాప్టర్‌లో రేణిగుంటకు బయలుదేరి వెళ్లారు.



సీఎంకు జ్ఞాపిక అందజేస్తున్న నేతలు



నేతన్నలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



మామా మామా.. జగన్ మామ నీకు వందనం



బంగారు కొండవయ్యా.. జగన్ మామయ్యా!: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అభివాదం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే.రోజా, నారాయణస్వామి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ అభినయ్

ముఖ్యమంత్రికి

స్వాగతం, వీడ్కోలు

రేణిగుంట: తిరుపతి జిల్లా వెంకటగిరిలో 'నేతన్న నేస్తం' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం 9.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ముఖ్యమంత్రి చేరుకోగా.. ఆయన వెంట మంత్రి గుడివాడ అమరనాథ్, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వచ్చారు. సీఎంకు విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే. రోజ, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీలు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, భరత్, తిరుపతి నగర మేయర్ శిరీషా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, బియ్యపు పవిత్రారెడ్డి, నగరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి, జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, ఆర్‌డీఓ రామారావు, తహసీల్దార్లు శివప్రసాద్, ఉదయ్‌సంతోష్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

సాదర వీడ్కోలు

వెంకటగిరి పర్యటన అనంతరం మధ్యాహ్నం 2.45గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకరరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు సాదర వీడ్కోలు పలికారు. అనంతరం ముఖ్యమంత్రి గన్నవరం విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లారు.




సీఎం జగన్‌తో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, సత్యవేడు ఎమ్మెల్యే కే.ఆదిమూలం, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావ్



సీఎంతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీలు భరత్, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి


HAPPY BIRTHDAY
జన్మదిన శుభాకాంక్షలు
ఆత్మీయ పలకరింపుతో
అందరి హృదయాలలో స్థానం
సంపాదించుకున్న
మాకు అత్యంత ఆప్తులు
శ్రీ రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు...
Happy Birthday
RAMACHANDRA REDDY GARU
పి.మోహన్‌బాబు
తిరుచానూరు


మా ఆత్మీయ అన్నయ్యకు
జన్మదిన శుభాకాంక్షలు
చిన్న వయస్సులోనే తన అభిమానులను, మిత్రులను కష్టాలలో ఆదుకుంటూ...
వారి సమస్యలను పరిష్కరిస్తూ...
అనునిత్యం అందరికి అందుబాటులో ఉంటూ నిరాడంబరత,
ఆప్యాయతలకు మారుపేరుగా వుంటూ...
అందరి అభిమానాన్ని చూరగొన్న మా అన్నగారైన
కె.రామచంద్రారెడ్డి గారికి
నా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో పుట్టినరోజులు
జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ...
Happy Birthday
RAMACHANDRA REDDY GARU
ఆవుల శివరామ్ యాదవ్
తిరుచానూరు